క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

రఘునాథపాలెం: మండలంలోని చింతగుర్తి గ్రామ కాంగ్రెస్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా.. కార్పొరేటర్ మలీదు జగన్, గుత్తా వెంకటేశ్వరరావుల ఆధ్వర్యాన నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తమ్మిన్ని నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సూదగాని గోపయ్య, ఉపాధ్యక్షులుగా పఠాన్ ఇస్మాయిల్ ఖాన్, కోశాధికారిగా పేరపాక బుచ్చాలు, 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

నియామక పత్రాలు అందజేత

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘంలో ఖాళీగా ఉన్న పలు పోస్టులను భర్తీ చేసినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ.అబ్దుల్ హకీం తెలిపారు. ఈమేరకు శనివారం సంఘం కార్యాలయంలో సంఘం అసోసియేట్ అధ్యక్షుడిగా కె.సుశ్వేశ్వరరావు, ఖమ్మం పట్టణ అధ్యక్షుడిగా పెరబత్తిని అబ్బు రాములకు నియామ పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజా, ఎస్‌కె.నయీం, ఎం.బాబురావు, విద్యాసాగర్, పంతులు, వీరారెడ్డి, రమేశ్, జానీమియా, పాషా, హరి తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ తనిఖీ

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించిన ఆయన లోక్‌సభ ఎన్నికల ఏర్పాట్లు, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై సూచనలు చేశారు. తహసీల్దార్ రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

ఖమ్మంరూరల్: కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ నూతన సంవత్సర డైరీని రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఆయన కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. కేవీపీఎస్ నాయకులు కుక్కల సైదులు, సత్యనారాయణ, ఎన్.బాలరాజు, ఉపేందర్, నర్సింహారావు, నాగేశ్వరరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విచారణ

నేలకొండపల్లి: మండలంలోని బోదులబండ నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నారనే విషయంపై స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు. శనివారం బోదులబండలో మట్టి తరలింపుపై సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ కావడంతో స్థానిక పోలీసులు గ్రామంలోని క్షేత్రస్థాయికి వెళ్లి విచారించారు. అనంతరం మట్టి తీసుకెళ్తున్న వెంచర్ వద్దకు వెళ్లి ఓ టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. రైతు తన పొలంలో బావి తీసుకుంటున్నారా.. లేక వెంచర్ వాళ్ల కోసమే మట్టి తరలిస్తున్నారా అనే పలు విషయాలపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

ఆర్థిక సాయం

రఘునాథపాలెం: అమెరికాలో జాబ్ చేస్తున్న మండలంలోని వాంకుడోత్‌తండాకు చెందిన దారావత్ మోతీలాల్ తన తండ్రి భావుసింగ్ గుర్తుగా నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ పేరిట గ్రామంలో పలు సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తున్నాడు. ఈక్రమంలో హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని రేణుక ప్రతీ సెమిస్టర్‌కు అయ్యే ఖర్చును అందిస్తున్నారు. ఈ నేపథ్యాన శనివారం ప్రస్తుత సెమిస్టర్‌కు రూ.9వేలు అందించినట్లు ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఆంగోత్ శివాలాల్ తెలిపారు.

కొనసాగుతున్న కేపీఎల్

ఖమ్మం స్పోర్ట్స్: ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం ప్రీమియర్ లీగ్(కేపీఎల్) టీ–20 క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం జరిగిన పూల్ 'ఏ'చివరి లీగ్ మ్యాచ్‌లో మిఠాయి పొట్లం జట్టు బ్లూ స్టార్స్ జట్టుపై విజయం సాధించి సెమీస్‌లోకి ప్రవేశించింది. కేపీఎల్ అధ్యక్షుడు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్, డీవైఎస్‌ఓ టి.సునీల్‌కుమార్‌రెడ్డితో పాటు కురువెళ్ల ప్రవీణ్‌కుమార్, వీవీసీ కిరణ్, వీ.వీ.సాంబమూర్తి, మతిన్, వెంకట్, లక్ష్మణ్, నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సుబ్లేడు చెరువును నింపాలి

తిరుమలాయపాలెం: సుబ్లేడు చెరువుకి నీటిని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎస్‌డీ జియాఉద్దిన్ శనివారం ఇరిగేషన్ అధికారులను కోరారు. రబీ ప్రారంభంలో చెరువులో నీరు ఉండడంతో రైతులు వరినాట్లు వేసుకున్నందున పంటలు ఎండిపోకుండా ఉండాలంటే భక్తరామదాసు ప్రాజెక్టు లేదా శ్రీరాంసాగర్ ద్వారా సుబ్లేడు చెరువుతో పాటు మండలంలోని అన్ని చెరువులు నింపాలన్నారు. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టి సారించాలని కోరారు.

రైతులపై కాల్పులు గర్హనీయం

ఖమ్మం మయూరిసెంటర్/ఖమ్మం రూరల్/నేలకొండపల్లి/తిరుమలాయపాలెం: ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై కాల్పులు జరపడం గర్హనీయమని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మంలో యర్రా శ్రీకాంత్ ఆధ్వర్యాన, ఖమ్మం రూరల్ మండలం కామంచికల్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాపనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యానే కాక నేలకొండపల్లి, తిరుమలాయపాలెంల్లో శనివారం ప్రధాని దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోతుల కథ కంచెకే..!





కూరగాయల పంట చుట్టూ వేసిన సోలార్ కంచె (ఇన్‌సెట్) ఏర్పాటు చేసిన సోలార్ సిస్టం

సండే స్పెషల్

పంటలను కాపాడుకోవడానికి రైతుల వినూత్న ప్రయోగాలు

- పొలాల చుట్టూ సోలార్ విద్యుత్‌తో కంచె ఏర్పాటు చేస్తున్న వైనం
- పంటలను కాపాడుకుంటూ లాభాలు గడిస్తున్న రైతులు
- రూ.లక్షలు ఖర్చు చేసి మరీ వేయిస్తున్న చిమ్మపుడివాసులు
- పూర్తి సబ్సిడీ కింద సోలార్ సౌకర్యం అందించాలని వేడుకోలు

రఘునాథపాలెం: ప్రకృతి విలయతాండవం ఒకవైపు, విత్తనాలు, ఎరువులు, పురుగుల దాడి మరోవైపు ఇలా రైతులను ఏదో ఒక రూపంలో ప్రతీ ఏడాది నష్టపరుస్తూనే ఉంటుంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్‌లో అమ్మేంత వరకూ వారి కష్టాలు అంతా ఇంతా కావు. ఇందులో భాగంగా సాగు చేసిన పంటలను కాపాడుకోవడం కూడా ఒక పెద్ద సవాల్ అనే చెప్పొచ్చు. ఇటీవల కాలంలో కోతుల సమస్య రైతులను వేధిస్తోంది. ఈనేపథ్యాన పంటలను కోతుల బారీ నుంచి కాపాడుకోవడానికి పలు రకాల ప్రయాత్నాలు చేస్తున్నారు.

పొలాల వద్ద కాపలా ఉంటూ..

కోతుల గుంపు నుంచి పొలాలను కాపాడుకోవడానికి పొలాల వద్ద ఒకరిద్దరు కాపలా ఉంటూ రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఎంత కాపలా ఉన్నా గుంపు ఎటు నుంచో వచ్చి పంటను నష్టం చేస్తున్నాయి. రూ.వేలు, రూ.లక్షలు ఖర్చు చేసి సాగు చేసి ప్రకృతి వైపరీత్యాల నుంచి తట్టుకొని వచ్చిన పంటను తీరా కోతుల గుంపు గుల్ల చేస్తున్నాయి.

సబ్సిడీపై అందిస్తే..

గతంలో కోతుల కాపల కోసం నానా అవస్థలు పడేవారు. కానీ నేడు అలా కాకుండా ఖర్చు అధికమైనా వేసిన పంటలను కోతుల బారిన పడకుండా రక్షించుకోవాలని సోలార్ విద్యుత్‌ను ఏర్పాటు చేసుకోవడం మొదలు పెట్టారు. దీంతో ఏ ఒక్క కోతి పంట దరిదాపుల్లో కూడా రాకపోవడం విశేషం. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి పూర్తి సబ్సిడీతో సోలార్ విద్యుత్ అందిస్తే రైతులకు మేలు జరుగుతుందని పలువురు భావిస్తున్నారు.

గతంలో చాలా ఇబ్బంది పడ్డా..



గతంలో ఏ పంట సాగు చేసినా దాన్ని రక్షించుకోవడానికి నానా తంటాలు పడాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు సోలార్‌తో విద్యుత్ కంచె ఏర్పాటు చేసిన దగ్గర నుంచి కోతుల బెడద లేకుండా పోయింది. ధైర్యంగానే పంటలు, కూరగాలను సాగు చేస్తున్నాను. పూర్తి సబ్సిడీలో సోలార్ కంచె రైతులకు అందిస్తే బాగుంటుంది.

– తిరుమల వెంకటరెడ్డి, రైతు, చిమ్మపుడి

సోలార్‌పై సబ్సిడీ అందించాలి..



కోతుల నుంచి రక్షించుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ విద్యుత్ కంచె ఏర్పాటుకు పూర్తి సబ్సిడీతో పథకం అమలు చేయాలి. కోతుల బెడదతో చాలామంది రైతులు కూరగాయాలు సాగు చేయడం లేదు. దీంతో పల్లె నుంచి పట్టణాల వరకు కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి. సోలార్ సౌకర్యంపై పాలకులు దృష్టి సారించాలి.

– కోటేరు మోహన్‌రెడ్డి, రైతు, చిమ్మపుడి

రూ.లక్షలు ఖర్చుచేసి..

ఎలాగైనా కోతుల గుంపు నుంచి పంటను రక్షించుకోవాలని రైతులు వివిధ రకాల ప్రయోగాలు చేస్తున్నారు. ఈ నేపథ్యాన రఘునాథపాలెం మండలం చిమ్మపుడికి చెందిన కూరగాయలు సాగు చేసే సన్నకారు రైతు తిరుమల వెంకటరెడ్డి సోలార్ విద్యుత్‌తో పొలం చుట్టూ కంచే ఏర్పాటు చేసి సాగు చేసిన కూరగాలను కోతుల పాలు కాకుండా కాపాడుకుంటున్నాడు. అలాగే అదే గ్రామానికి చెందిన రైతు వెంకటరెడ్డి గత ఏడాది జూన్‌లో తన అరెకరం పొలానికి ఉన్న ఫెన్సింగ్ తీగలకు అనుబంధంగా రూ.95 వేలు ఖర్చు చేసి సోలార్ విద్యుత్ ద్వారా కంచెను ఏర్పాటు చేశారు. దీంతో కోతుల బెడద తగ్గి సాగు చేసిన రెండు, మూడు రకాల కూరగాయలతో లాభాలను గడించాడు. ఈనేపథ్యాన ఈ ఏడాది గత నెల అరెకరానికి తోడు మరో ఎకరం న్నర పొలం చుట్టూ రూ.1.20 లక్షలు ఖర్చు చేసి సోలార్ విద్యుత్‌ను అమర్చి బెండ, టమాట, బీర కూరగాయలను సాగు చేశాడు. ప్రస్తుతం బెండ, టమాట చేతికందగా, ఒకటి రెండు రోజుల్లో బీర కూడా అందుతుందని రైతు తెలిపారు. మొత్తం తన రెండెకరాల కోసం బోర్లు, మోటార్లు, డ్రిప్ పైపులైన్ సోలార్ విద్యుత్, కంచె తదితర పనులకు రూ.12 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు.

ఎంపీ వద్దిరాజును కలిసిన మార్కర్స్ అసోసియేషన్



రవిచంద్రతో మార్కర్స్ అసోసియేషన్ బాధ్యులు

ఖమ్మంమయూరిసెంటర్: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం మార్కర్స్ అసోసియేషన్ బాధ్యులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల అసోసియేషన్ తరఫున వద్దిరాజును సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్, అదాలత్ నరేందర్, ఎస్.కే జానిమియా, తక్కళ్లపల్లి అశోక్, కత్రం శేషగిరి, వీరబోయిన నవీన్, నామాల నర్సింహారావు, ఇనుగుర్తి శంకరాచారి, నునావత్ కిషన్, మద్దిశెట్టి రాంమూర్తి, అక్కినపల్లి శ్రీకాంత్, గోవింద్, భద్రం, కందుకూరి వెంకట్, ఎ.దిలీప్, వెంపటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్: జిల్లాలో ఫిట్‌నెస్, పర్మిషన్లు లేకుండా తిప్పుతున్న ప్రైవేట్ స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ, పీవైఎల్ జిల్లా కార్యదర్శులు వి.వెంకటేశ్, రాకేశ్‌లు డిమాండ్ చేశారు. శనివారం ఈమేరకు డీటీఓకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లాలో నడుపుతున్న స్కూల్ బస్సుల్లో ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, మిడిల్ రాడ్లు లేకుండా పాత బస్సులకు కొత్త రంగులు అద్ది నడుపుతున్నారని ఆరోపించారు. రవాణా శాఖ అధికారులు స్పందించి జిల్లాలో స్కూల్ బస్సులను పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు తిప్పరపు లక్ష్మణ్, కరుణ్, శ్రీకాంత్, సందీప్, ప్రసాద్, పృథ్వి, అనిల్, లాల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 29వ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహమ్మద్ సలాం అన్నారు. శనివారం డివిజన్‌లో పర్యటించిన సీపీఐ నాయకులు స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. డ్రైయినేజీ వ్యవస్థ, రోడ్ల వెంట వ్యర్థాలు, శానిటేషన్ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేఎంసీ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవీందర్, తాళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవా సంస్థ పథకాలపై అవగాహన అవసరం

ఖమ్మంలీగల్: నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన అమలు చేస్తున్న పథకాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సహాయ న్యాయవాదులు ఎం.హనుమంతరావు, ఎం.వలరాజులు మాట్లాడుతూ.. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నాల్సా) ఆధ్వర్యాన జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు 11 రకాలైన పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు, కార్మికులు, నిరుపేదలకు ఈ పథకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారిణి సుజాత ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ డైరెక్టర్లు ఏకగ్రీవం

నేలకొండపల్లి: మండలంలోని బైరవునిపల్లి శ్రీ మురళీకృష్ణ గొర్రెల పెంపకందారుల పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలలో ఒక్కో నామినేషన్ వేసిన ఏడుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సీహెచ్.రవికుమార్ ఏడు డైరెక్టర్లకు పదవులకు నామినేషన్లను స్వీకరించగా.. వారందరూ ఏకగ్రీవం అయ్యారు. ఇందులో ఐదు జనరల్ స్థానాలు, రెండు మహిళ స్థానాలు ఉన్నాయి. ఎన్నికైన వారిలో మల్లేబోయిన ఉపేందర్, కనకబండి కనకనాగరాజు, బాలిన కృష్ణంరాజు, నూక వెంకటేశ్వరరావు, చల్లా కృష్ణ, పాదిల గురులక్ష్మి, బొమ్మ కృష్ణవేణి ఉన్నారు. కాగా, రెండు, మూడు రోజులలో ఆఫీస్ బేరర్లు ఎన్నుకోనున్నారు.

కామేపల్లి తాత్కాలిక చైర్మన్‌పై అవిశ్వాసం

కామేపల్లి: కామేపల్లి తాత్కాలిక చైర్మన్ కాత్రాల రోశయ్యపై 10 మంది సొసైటీ డైరెక్టర్లు ఖమ్మంలోని జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయంలో డీసీఓ మురళీధర్‌రావుకు శనివారం అవిశ్వాస నోటీస్‌ను అందించారు. గత నెల 31న కామేపల్లి సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబరరావుపై 12 మంది డైరెక్టర్లు అవిశ్వాస నోటీస్ అందించగా.. ఈ నెల 17న చైర్మన్ పదవికి చిదంబరరావు రాజీనామా పత్రాన్ని డీసీఓకు అందించగా.. వైస్ చైర్మన్ కాత్రాల రోశయ్యకు తాత్కాలిక చైర్మన్ బాధ్యతలను అప్పగించారు. దీంతో ఈ నెల 19న రోశయ్య చైర్మన్ బాధ్యతలను చేపట్టగా.. ఇంతలోనే మళ్లీ తాత్కాలిక చైర్మన్‌పై డైరెక్టర్లు అవిశ్వాస నోటీస్ అందించారు. నోటీస్ అందించిన వారిలో పుచ్చకాయల వీరభద్రం,గుజ్జర్లపూడి రాంబాబు, ములకలపల్లి కరుణ, దేవండ్ల యాదగిరి, సకినాల పద్మ, దొంగల వెంకటనర్సమ్మ, తుమ్మలపల్లి వీరయ్య, హట్కర్ లక్ష్మి, పింగిలి నాగభూషణం, భూక్యా జేత్రాం, భట్టు పెంట్యా ఉన్నారు.

హైకోర్టు పీపీని కలిసిన కృష్ణారావు

నేలకొండపల్లి: తెలంగాణ హైకోర్టు ప్రభుత్వ పీపీ పల్లెం నాగేశ్వరరావును మోటాపురంకు చెందిన పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిసి హైకోర్టు పీపీగా నియమితులైన సందర్భంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని తొగర్రాయిలో చేపట్టనున్న పలు సేవా కార్యక్రమాలకు హాజరు కావాలని కోరినట్లు తెలిపారు. ఆయన వెంట రియల్టర్ల అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు రంగిశెట్టి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల పరామర్శ



శెట్టి రంగారావును పరామర్శిస్తున్న మంత్రి తుమ్మల, తదితరులు

ఖమ్మంవన్‌టౌన్: ఇటీవల కాలుకి గాయంతో నగరంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు శెట్టి రంగారావును రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట సాధు రమేశ్‌రెడ్డి, కార్పొరేటర్ కమర్తపు మురళి, తుపాకుల యలగొండలస్వామి, సముద్రాల శ్రీనివాసరావు, సారబుడ్ల శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

బియ్యం వితరణ

కామేపల్లి: తాళ్లగూడెంలోని గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మతల్లి దేవాలయానికి గ్రామంలోని తిరుపతమ్మ మాలధారులు సుమారు 3 క్వింటాళ్ల బియ్యంతో పాటు ఇతర సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపసాటి కృష్ణ, పెరుగు అచ్చయ్య, సపావట్ పవన్, ముత్యం రామకృష్ణ, పూజారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్‌రెడ్డి పర్యటన



నేలకొండపల్లి: గువ్వలగూడెంలో బాధితుడిని పరామర్శిస్తున్న ప్రసాద్‌రెడ్డి

నేలకొండపల్లి/ఖమ్మంరూరల్: కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించి పలు శుభ కార్యాలకు హాజరవడంతో పాటు పలువురిని పరామర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనేపథ్యాన నేలకొండపల్లిలోని సత్యసాయి మందిరంలో జరిగిన వార్షికోత్సవంతో పాటు కోర్లగూడెంలో సమ్మక్క–సారక్క ఉత్సవంలో ప్రసాద్‌రెడ్డి–శ్రీలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఖమ్మంరూరల్ మండలంలోని కరుణగిరిలో పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యాన కొనసాగుతున్న పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను సందర్శించారు. అనంతరం ప్రసాద్‌రెడ్డి దంపతులు తీర్థాలలోని సంగమేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ వజ్జా రమ్య, కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేశ్, నెల్లూరి భద్రయ్య, కోడాలి గోవిందరావు, వెన్నపూసల సీతారాములు, కళ్లెం వెంకటరెడ్డి, బైరి హరినాథబాబు, కిశోర్‌రెడ్డి, మద్ది వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవాలు

- విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి: మంత్రి తుమ్మల



జ్యోతి ప్రజ్వలనలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పక్కన పాఠశాల డైరెక్టర్లు

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం రాత్రి నగరంలోని గీతాంజలి పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. గీతాంజలి పాఠశాల యాజమాన్యం సుమారు 20 ఏళ్లుగా ఎంతో కష్టపడి విద్యార్థులను ఉన్నత స్థానాల్లో ఉంచేందుకు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం టీ.వీ. అప్పారావు, టి.పద్మ, టి.అరుణ్‌లు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. అనంతరం ఫేమా కన్వీనర్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావులు మాట్లాడారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మెంటార్స్ ఐఐటీ అకాడమి డైరెక్టర్ గద్దె మోహన్‌రావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

- హార్వెస్ట్ ప్రైమరీ స్కూల్..



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బోదేపుడి శైలజ, పక్కన పాఠశాల యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని హార్వెస్ట్ ప్రైమరీ పాఠశాల 22వ వార్షికోత్సవ వేడుకలను హార్వెస్ట్ పాఠశాల ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బోదేపుడి శైలజ, హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. విద్యావిధానంలో మార్పులు చోటు చేసుకుంటున్న నేపథ్యాన దానికి అనుగుణంగా విద్యాబుద్ధులు నేర్పడం అభినందనీయమన్నారు. అనంతరం కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తమ విద్యాసంస్థల్లో చదువుతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించి విలువైన అవగాహన కల్పించడంలో ఎప్పుడు ముందుంటామన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

- తెలంగాణ నారాయణ పాఠశాల..



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కాంతారావు, పాఠశాల డైరెక్టర్లు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో తెలంగాణ నారాయణ స్కూల్, మామిళ్లగూడెంలోని మాంటిస్సోరీ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేఎంసీ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లుతో కలిసి తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(ట్రస్మా) జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయా పాఠశాలల డైరెక్టర్లు లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గన్నవరపు చంద్రశేఖర్‌రావు, కొదుమూరి నాగపవన్‌లు మాట్లాడాక పలు అంశాల్లో ఉన్నత విద్యలో ప్రతిభ చూపిస్తున్న పూర్వ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ నరేంద్ర వర్మ, వైస్ ప్రిన్సిపాల్ సింహరాజు, మాంటిసోరి ఇన్‌చార్జ్‌లు సందీప్, నాగనాథ్, కమల తదితరులు పాల్గొన్నారు.

'ప్రియదర్శిని'లో ఫుడ్‌ఫెస్ట్..



ఫుడ్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ నవీన్‌బాబు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు మేనేజ్‌మెంట్ యాక్టివిటీల్లో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించామన్నారు. 120 మంది విద్యార్థులు 35 స్టాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాళ్లు వంకాయలపాటి రామారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ విల్సన్, అకాడమిక్ డైరెక్టర్ ఎం.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'లో ఫ్యామిలీ ఫెస్ట్

ఖమ్మం సహకారనగర్: నగరంలోని మమత రోడ్‌లోని శ్రీచైతన్య ఒలంపియాడ్ పాఠశాలలో ఫ్యామిలీ ఫెస్ట్‌ను శనివారం ఘనంగా నిర్వహించినట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టీఎల్ఎన్ శర్మ మాట్లాడగా.. ఏజీఎం చేతన్ మాదూర్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ జోషి, వైస్ ప్రిన్సిపాళ్లు రామకృష్ణారెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

వన భోజనాలకు 'అభ్యసన' విద్యార్థులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని అభ్యసన పాఠశాల విద్యార్థులను వెలుగుమట్ల అర్బన్‌పార్క్‌కు శనివారం వనభోజనాలకు తీసుకెళ్లినట్లు పాఠశాల డైరెక్టర్లు ఆర్‌వీ నాగేంద్రకుమార్, గొల్లపుడి రాంప్రసాద్, ఎం.చైతన్య కృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటపాటలతో సందడి చేయగా.. పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం విజయ్, ప్రిన్సిపాల్ కవిత తదితరులు పాల్గొన్నారు.

'న్యూ రిడ్జ్'లో సైన్స్ ఎక్స్‌పో



ప్రదర్శనలను తిలకిస్తున్న కార్పొరేటర్ చంద్రం, పక్కన పాఠశాల కరస్పాండెంట్ పద్మావతి

ఖమ్మం సహకారనగర్: నగరంలోని న్యూ రిడ్జ్ పాఠశాలలో శనివారం సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రఘునాథపాలెం సీఐ శ్రీహరి, 4, 5వ డివిజన్ల కార్పొరేటర్లు దండా జ్యోతిరెడ్డి, పల్లెబోయిన చంద్రంలు హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు సైన్స్‌పై అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలు ప్రదర్శించటం అభినందనీయమన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కావూరి పద్మావతి మాట్లాడుతూ.. విద్యార్థులో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు సైన్స్ ఎక్స్‌పో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

'ఎస్‌బీఐటీ' విద్యార్థులకు పతకాలు

ఖమ్మం సహకారనగర్: యోగా ప్రచార సమితి తెలంగాణ ఆధ్వర్యాన ఇటీవల ఎస్‌బీఐటీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో తమ విద్యార్థులు పతకాలు సాధించారని ఎస్‌బీఐటీ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్, రవీంద్రబాబు, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, యోగా ట్రైనర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణకు పాటుపడాలి

ఖమ్మం మామిళ్లగూడెం: మాలల అభివృద్ధి, ఐక్యత, ఆత్మగౌరవం ప్రధానలక్ష్యంగా అంబేడ్కర్ ఆశయ సాధనలో రాజ్యాంగ రక్షణకై ప్రతీ మాల పాటుపడాలని కార్పొరేటర్ బీ.జీ. క్లెమెంట్ పిలుపునిచ్చారు. శనివారం ముస్తఫానగర్‌లో రిటైర్డ్ ఆర్టీఓ ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా.. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జాగటి మధు, అధ్యక్షుడిగా కందుల ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి కనకరాజు, ట్రెజరర్‌గా చింతల రవిలతో పాటు నలుగురు ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మొత్తం 26 మందిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు సుఖబోగి కోటేశ్వరావు, శౌరి, బాబురావు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రయ్య మృతి పార్టీకి తీరని లోటు

కామేపల్లి: పండితాపురం గ్రామ కాంగ్రెస్ నాయకుడు బత్తుల చంద్రయ్య మృతి పార్టీకి తీరని లోటని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. చంద్రయ్య మేడారం అమ్మవార్ల దైవ దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు శనివారం పండితాపురం గ్రామంలో చంద్రయ్య మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, తేజావత్ బెల్లయ్యనాయక్, గింజల నర్సింహారెడ్డి, గుజ్జర్లపూడి రాంబాబు, పుచ్చకాయల వీరభద్రం, మద్దినేని రమేశ్‌బాబు, బానోత్ నర్సింహానాయక్, ధరావత్ అనురాధ తదితరులు నివాళులర్పించారు.